## ఆసియా ఆఫ్రిక ఖండాలలో చిరుధాన్యాల

# ఉత్పత్తులను ప్రోత్సహించాలి



సదస్సులో పాల్గొన్న ఐఐఎంఆర్ డైరెక్టర్ డాక్టర్ తారా సత్యవతి తదితరులు

### డాక్టర్ సి. తారా సత్యవతి

బుద్వేల్, డిసెంబర్12(ప్రభాత ఉదయం) : 2023 వ సంవత్సరాన్ని ఫుడ్ అండ్ అగ్రికల్చరల్ ఆర్గనైజేషన్ (ఎఫ్ ఎ ఓ) ఇంటర్నేషనల్ ఇయర్ ఆఫ్ మిల్లెట్ గా ప్రకటించిన నేపథ్యంలో ఆసియా - ఆఫ్రికా ఖండాలలో చిరుధాన్యాల ఆహార పదార్థాలను విస్తరింప చేయడానికి ఆయా దేశాల వ్యవసాయ నిపుణులు చొరవ తీసుకోవాలని రాజేంద్రనగర్ లోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్ రీసెర్చ్ ఐ ఐ ఎం ఆర్) డైరెక్టర్ డాక్టర్ సి తారా సత్యవతి పిలుపునిచ్చారు. రాజేంద్రనగర్ లోని ఐ ఐ ఎం ఆర్ లో పది రోజులపాటు జరుగనున్న అంతర్జాతీయ చిరుధాన్యాల సదస్సులో ఆమె పాల్గొని ప్రసంగించారు. ఇంటర్నేషనల్ ఎక్స్చేంజ్ ప్రోగ్రామ్ ఆఫ్ ఫుడ్ అండ్ అగ్రికల్చరల్ ఆర్గనైజేషన్( ఎఫ్ఎఓ ), జాతీయ చిరుధాన్యాల పరిశోధన సంస్థ (ఆసియా - ఆఫ్రికా సౌత్ సౌత్ మిల్లెట్ వాల్యూ చేంజ్ ) కార్యక్రమంలో భాగంగా ఈ సదస్సును నిర్వహిస్తున్నారు. చిరుధాన్యాలకు మంచి భవిష్యత్తు ఉందన్నారు. ప్రజలు చిరుధాన్యాల ద్వారా తయారయ్యే ఆహార పదార్థాలను తీసుకోవడం మంచిదన్నారు. కార్యక్రమంలో ఎఫ్ఎఓ కు చెందిన ఆశిష్ కుమార్ లు పాల్గొన్నారు. కార్యక్రమంలో గానా, ఉగండ, గాంబియా, నైజీరియా, బంగ్లాదేశ్ , నేపాల్, భూటాన్ దేశాలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు . ఆసియా ఆసియా - ఆఫ్రికా ఖండాలలో చిరుధాన్యాలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు.

## చిరుధాన్యాల ఆహార పదార్థాలను

# ప్రపంచవ్యాప్తంగా తీసుకువెళ్లాలి

### మిల్లెట్ మ్యాన్ ఆఫ్ ఇండియా, పద్మశ్రీ డాక్టర్ ఖాదర్ వలీ



మేనేజ్‌లో జరిగిన అంతర్జాతీయ చిరుధాన్యాల సదస్సును జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిస్తున్న డాక్టర్ ఖాదర్ వలీ, డాక్టర్ పి. చంద్ర శేఖర, డాక్టర్ గ్లోరీ స్వరూపలు

బుద్వేల్, డిసెంబర్12(ప్రభాత ఉదయం) : చిరుధాన్యాలతో తయారు చేసే ఆహార పదార్థాలను ప్రపంచంలోని అన్ని దేశాలకు విస్తరించాల్సిన అవసరం ఉందని మిల్లెట్ మ్యాన్ ఆఫ్ ఇండియా , పద్మశ్రీ డాక్టర్ ఖాదర్ వలీ అన్నారు. రాజేంద్రనగర్ లోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చరల్ ఎక్స్టెన్షన్ మేనేజ్మెంట్ ( మేనేజ్ ) లో ఆఫ్రికన్ ఆసియన్ రూరల్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ (ఆర్డో) తో కలిసి మంగళవారం ప్రపంచ ఆహార భద్రత కోసం మిల్లెట్స్ అనే అంతర్జాతీయ రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు . ఈ సందర్భంగా డాక్టర్ ఖాదర్ వలీ మాట్లాడుతూ చిరుదాన్యాల నుంచి ప్రజలకు ఇష్టమైన ఆహార పదార్థాలను తయారు చేయాలన్నారు . చిరుధాన్యాల ఉత్పత్తులను మెరుగుపరచడం, ప్రాసెసింగ్ పద్ధతులను ఉపయోగించి విలువ పెరుగుదల విషయంలో జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ఆహార సమస్యలను పరిష్కరించగలుగుతామన్నారు . చిరుధాన్యాలకు సంబంధించిన సమస్యలను గుర్తించి ఆహార వ్యవస్థ కార్పోరేటీకరణపై అధ్యయనం చేయడం మంచిదన్నారు. చిరుధాన్యాల పట్ల ప్రజలలో మానసిక అవగాహన మారాలన్నారు . మేనేజ్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ పి చంద్రశేఖర మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన సమాజం కోసం మిల్లెట్ ఉత్పత్తులను వాడకం మంచిదన్నారు. వ్యవసాయ శాస్త్రవేత్త సుభాష్ పాలేకర్ మాట్లాడుతూ మినుముల ప్రాసెసింగ్, మార్కెటింగ్ లో మార్పులు చేయవలసిన అవసరం ఉందన్నారు . కార్యక్రమంలో నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మైక్రో, స్మాల్ అండ్ మీడియం ఎంటర్ ప్రైజెస్ డైరెక్టర్ జనరల్ ఎస్ గ్లోరీ స్వరూప , ఐ ఐ ఎం ఆర్ డైరెక్టర్ డాక్టర్ సి. తారా సత్యవతి తో పాటు 11 దేశాల నుంచి 31 మంది ప్రతినిధులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Ma
Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHA**

ABN
ఆంధ్రజ్యోతి

# చిరు ధాన్యాల విస్తరణకు చొరవ అవసరం

- ఆసియా, ఆఫ్రికా దేశాల్లో ఆ ఉత్పత్తులను ప్రోత్సహించాలి
- ఎఫ్ఏవో వర్క్‌షాప్‌లో వక్తలు

రాజేంద్రనగర్, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి) : ఆసియా - ఆఫ్రికా దేశాల్లో చిరు ధాన్యాల ఆహార పదార్థాలను విస్తరింపజేయడానికి ఆయా దేశాల వ్యవసాయ నిపుణులు చొరవ తీసుకోవాల్సిన అవసరం ఉందని పలువురు వక్తలు అభిప్రాయం వ్యక్తం చేశారు. రాజేంద్రనగర్‌లోని జాతీయ చిరు ధాన్యాల పరిశోధనా సంస్థ (ఐఐఎంఆర్)లో 10 రోజుల పాటు జరిగే వర్క్‌షాప్ మంగళవారం ప్రారంభమైంది. ఇంటర్నేషనల్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రాం ఆఫ్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్(ఎఫ్ఏవో), జాతీయ చిరు ధాన్యాల పరిశోధనా సంస్థ మిల్లెట్ వాల్యూ చైన్ కార్యక్రమంలో భాగంగా ఈ వర్క్‌షాప్‌ను నిర్వహిస్తున్నారు. ఇందులో ఐఐఎంఆర్ డైరెక్టర్ డాక్టర్ సి.తారా సత్యవతి, ఎఫ్ఏవో ఇండియా అగ్రి పాలసీ, మార్కెటింగ్ స్పెషలిస్ట్ అశీష్ కుమార్, ఐఐఎంఆర్ న్యూట్రి హబ్ సీఈవో డాక్టర్ బి.దయాకర్‌రావు, ఎఫ్ఏవో ప్రతినిధి టకాయుకి హగివారా మాట్లాడుతూ 2023 సంవత్సరాన్ని ఎఫ్ఏవో "అంతర్జాతీయ చిరు ధాన్యాల సంవత్సరం"గా ప్రకటించిందని, దీంతో ఈ సంవత్సరం చిరు ధాన్యాలను ప్రోత్సహించడానికి అనేక దేశాల్లో శిక్షణ కార్యక్రమాలను చేపట్టినట్లు తెలిపారు. చిరు ధాన్యాలకు సంబంధించిన సమస్యలను గుర్తించి.. ఆహార వ్యవస్థ కార్పొరేటీకరణ పై అధ్యయనం చేయడం ద్వారా సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఉందని మిల్లెట్ మ్యాన్ ఆఫ్ ఇండియా, పద్మశ్రీ డాక్టర్ ఖాదర్ వలీ అన్నారు. రాజేంద్రనగర్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ మేనేజ్‌మెంట్(మేనేజ్)లో ఆఫ్రికన్, ఆసియన్ రూరల్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్(ఆర్డో)తో కలిసి మంగళవారం ప్రపంచ ఆహార భద్రత కోసం చిరు దాన్యాలు అనే అంశంపై అంతర్జాతీయ రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న డాక్టర్ ఖాదర్ వలీ మాట్లాడుతూ చిరు ధాన్యాలు ఆరోగ్యానికి భరోసా ఇస్తాయన్నారు. మేనేజ్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ పి.చంద్రశేఖర మాట్లాడుతూ మెరుగైన ఆహార భద్రత కోసం మిల్లెట్ ఉత్పత్తులను పెంచాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో 11 దేశాల నుంచి వచ్చిన 31 మంది ప్రతినిధులు పాల్గొన్నారు.

న్నారు. – శంషాబాద్ రూరల్, డిసెంబర్ 12

# చిరుధాన్యాలదే భవిష్యత్తు..



జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న డా.ఖాదర్‌వలీ

వ్యవసాయ యూనివర్సిటీ, డిసెంబర్ 12: పౌష్టికాహారంలో చిరు ధాన్యాల ప్రాముఖ్యత ఎక్కువని, ప్రస్తుత పరిస్థితుల్లో ఎక్కువ డిమాండ్ గల ఆహారమని జాతీయ ప్రముఖ స్వతంత్ర శాస్త్రవేత్త, మిల్లెట్ మ్యాన్ ఆఫ్ ఇండియా డా.ఖాదర్‌వలీ అన్నారు. మంగళ వారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మేనేజ్‌మెంట్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏషియా ఆఫ్రికన్ రూరల్ డెవలప్‌మెంట్ సంస్థ అంతర్జాతీయ స్థాయిలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా డా.ఖాదర్‌వలీ హాజరై మాట్లాడారు. యాభైఏండ్లతో పోలిస్తే చిరు ధాన్యాల సాగు తగ్గిందని, రైతులు వాణిజ్య పంటల వైపు మొగ్గు చూపడమే ఇందుకు కారణమన్నారు. చిరుధాన్యాల సాగును పెంచాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సహిస్తున్నాయని తెలిపారు.తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం ఐదేండ్లుగా జొన్న, రాగులు వంటి సాగును ప్రోత్సహిస్తున్నదని, ఇక్కడి వాతావరణం చిరు ధాన్యాల సాగుకు అనుకూలంగా ఉందన్నారు. అనంతరం మిల్లెట్స్ ఫర్ గ్లోబల్ సెక్యూరిటీ అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయగా.. 30 దేశాలనుంచి ప్రతినిధులు హాజరయ్యారు. కార్యక్రమంలో జనరల్ కార్యదర్శి మనోజ్ నరేంద్రసింగ్ , సుభాస్ పాటేకర్, గ్లోరీ స్వరూప, తారా సత్యవతి పాల్గొని చర్చించారు.

# International roundtable on "Millets for Global Food Security" inaugurated

DECCAN NEWS SERVICE
HYDERABAD



AARDO (African Asian Rural Development Organization) and National Institute of Agricultural Extension Management (MANAGE) Jointly Inaugurated International Roundtable Meeting on "Millets for Global Food Security" on December 12 to 14, 2023. Manoj Nardeosingh, Secretary General, AARDO, New Delhi, Dr. P. Chandra Shekara, Director General, MANAGE, Padma Shri Dr. Khader Vali, Millet Man of India, Padma Shubhash Palekar, Agricultural Scientist, Author, and Farmer, Dr. S. Glory Swarupa, Director General, National Institute for Micro, Small and Medium Enterprises (NI-MSM), Hyderabad, Dr. C. Tara Sathyavathi, Director, ICAR- Indian Institute of Millets Research (IIMR), Hyderabad, are the Chief guests for the Program. Total 31 delegates from 11 countries are participating in this global meet.

During this event, Dr. P. Chandra Shekara, Director General of MANAGE, and Manoj Nardeosingh, Secretary General, AARDO, extended a warm welcome to all participants.

Dr. P. Chandra Shekara highlighted, coordinated efforts are crucial to address issues and enhance millet production for improved food security. Padma Shri Subhash Palekar, an agricultural scientist, author, and farmer, highlighted the need for modifications in processing and marketing of millets.

On this occasion Padma Dr. Khader Vali, the Millet Man of India, emphasized the importance of addressing issues recognizing the problems about to millet production and study about the corporatization of food system. He highlighted that, "Millet can assure health", suggesting that we should create food products from millets. By enhancing millet production and making improvements in processing techniques and value addition, we can address food security issues. He said, we need to change mental awareness of people about millets. During this event, the "African-Asian Journal of Rural Development" was unveiled by all the dignitaries present. At the end of the program, all the respected guests officially opened the millet exhibition stalls at the MANAGE campus.

Dr. Sanjeeb Kumar, Head of IEC Division, AARDO gave the vote of thanks.

# చిరుధాన్యాలతో ఆహార, ఆరోగ్య భద్రత

## మిల్లెట్స్‌పై అంతర్జాతీయ రౌండ్ టేబుల్‌లో వక్తలు



**జ్యోతి ప్రజ్వలన చేస్తున్న డాక్టర్ ఖాదర్ వలీ, సుభాష్ పాలేకర్, డా. చంద్రశేఖర్**

సాక్షి సాగుబడి, హైదరాబాద్: చిరుధాన్యాలను రోజువారీ ప్రధాన ఆహారంగా తీసుకోవటానికి అలవాటు పడితే యావత్ మానవాళికి ఆహార /పౌష్టికాహార భద్రతతో పాటు ఆరోగ్య/పర్యావరణ భరోసా దొరుకుతుందని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. 'చిరుధాన్యాలతో ప్రపంచ ప్రజలకు ఆహార భద్రత' అనే అంశంపై రాజేంద్రనగర్‌లోని జాతీయ వ్యవసాయ విస్తరణ యాజమాన్య సంస్థ (మేనేజ్)లో మంగళవారం ప్రారంభమైన మూడు రోజుల అంతర్జాతీయ రౌండ్‌టేబుల్ సమావేశంలో 31 దేశాల నుంచి ప్రతినిధులు పాల్గొన్నారు. 'మేనేజ్'తో కలసి ఆఫ్రికా ఆసియా గ్రామీణాభివృద్ధి సంస్థ (ఏఏఆర్‌డీఓ) నిర్వహిస్తున్న ఈ రౌండ్ టేబుల్ ప్రారంభ సమావేశంలో మిల్లెట్ మాన్ ఆఫ్ ఇండియా, పద్మశ్రీ పురస్కార గ్రహీత డా.ఖాదర్ వలితో పాటు ప్రకృతి వ్యవసాయ పితామహుడు, పద్మశ్రీ పురస్కార గ్రహీత సుభాష్ పాలేకర్ ప్రధాన స్రవంతి వ్యవసాయ శాస్త్రవేత్తలతో కలసి తొలిసారి వేదికను పంచుకోవటం విశేషం.

### డయాబెటిస్, బీపీ మందులు తగ్గించొచ్చు..

గోధుమలు, వరి బియ్యాన్ని హరిత విప్లవం పేరుతో ప్రోత్సహిస్తూ పారిశ్రామిక ఆహారోత్పత్తులను ముందుకు తేవటం వల్లనే చిరుధాన్యాలు కనుమరుగయ్యే పరిస్థితి నెలకొందని, ఇందువల్లనే ఆహార భద్రత సమస్య ఉత్పన్నమైందని డా.ఖాదర్ వలీ పేర్కొన్నారు. సిరిధాన్యాలను రోజువారీ ప్రధాన ఆహారంగా తీసుకుంటే డయాబెటిస్, బీపీ, ఊబకాయం, కేన్సర్ వంటి జబ్బులకు వాడుతున్న మందులను క్రమంగా మానివేస్తూ పూర్తి ఆరోగ్యాన్ని సంతరించుకోవచ్చన్నారు. సుభాష్ పాలేకర్ ప్రసంగిస్తూ.. రసాయనాలతో పండించటం వల్ల చిరుధాన్యాల్లో పోషకాలు తగ్గిపోవటమే కాకుండా, రసాయనిక అవశేషాల వల్ల ప్రజలకు హాని కలుగుతోందన్నారు. ప్రపంచవ్యాప్తంగా, ముఖ్యంగా ఆఫ్రికా దేశాల్లో ప్రకృతి వ్యవసాయం ద్వారా చిరుధాన్యాల సాగును, వినియోగాన్ని ప్రోత్సహించటంపై పాలకులు దృష్టి కేంద్రీకరిస్తే ఆహార భద్రత సమస్య, పర్యావరణ సమస్య కూడా తీరిపోతుందని పేర్కొన్నారు. భారతీయ చిరుధాన్యాల పరిశోధనా సంస్థ (ఐఐఎంఆర్) సంచాలకులు డా. సి.తార సత్యవతి, 'మేనేజ్' డైరెక్టర్ జనరల్ డా. పి.చంద్రశేఖర్, ఏఏఆర్‌డీఓ ప్రధాన కార్యదర్శి మనోజ్ నర్‌దేవ్‌సింగ్, డా.సంజీవ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చిరుధాన్యాలతో ఆరోగ్య సంరక్షణ



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న శాస్త్రవేత్త ఖాదర్ వలీ, శాస్త్రవేత్త సుభాష్ పాలేకర్, డాక్టర్ స్వరూప

**రాజేంద్రనగర్ న్యూస్‌టుడే:** ఆరోగ్య పరంగా మానవ జాతి ఎదుర్కొంటున్న సమస్యలకు చిరుధాన్యాలను ఆహారంగా తీసుకుంటే పరిష్కారం లభిస్తుందని ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ ఖాదర్ వలీ అన్నారు. చిరుధాన్యాలతోనే మన ఆరోగ్యం సంరక్షించబడుతుందని తెలిపారు. రాజేంద్రనగర్‌లోని మేనేజ్ (జాతీయ వ్యవసాయ విస్తరణ నిర్వహణ సంస్థ)లో ఆసియా, ఆఫ్రికన్ గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ స్థాయి సదస్సును మంగళవారం ప్రారంభించారు. మూడు రోజుల పాటు జరిగే ఈ సదస్సుకు దాదాపు 30 దేశాల ప్రతినిధులు హాజరవుతున్నారు. చిరుధాన్యాలపై ఇతర దేశాలకు అవగాహన కల్పించాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఖాదర్ వలీ తెలిపారు. ఈ సందర్భంగా అక్కడ వివిధ చిరుధాన్యాలకు సంబంధించిన ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేశారు. సదస్సులో శాస్త్రవేత్త సుభాష్ పాలేకర్, డాక్టర్ స్వరూప తదితరులు పాల్గొన్నారు.

ంజా